నీకర్మం, నేనేంచేస్తాను. సెలవు'

*    *    *    *

అనుకూలవంతుడైన భర్తను పెళ్ళాడి, అత నియిష్టమునకు తనస్వేచ్ఛకు భంగంకలక్కుండా జీవనం గడుపుతోంది సుశీల సుశీల.

వుత్తస్వేచ్ఛే ప్రధానమని, నిజమైన స్వేచ్ఛ అనునట్టిదో తెలిసికోలేక నలుగురునోళ్ళలో పడి పోయింది సరోజిని.

ఎవరిదంటారు స్వేచ్ఛావిహారం Impartial judgement యివ్వాలి సుమండీ, మరి.

—పి అప్పలనరసింహం.

## మా వియోగ సంయోగాలకి విరుద్ధ జ్యోతిష్యం

(ప్రవేశము పట్టుపంచల బ్రాహ్మణుడు)

ప॥ బ్రా:-ఏమండీ పంతులుగారూ! ఒక్క పంచా అన్యాయానికి తీయించండి. మన్నిక యెక్కువ, ధరతక్కువ, పద్మాసుమూర, శ్రీ రాబ్దంచు పంచా, భంగారంలాంటి ఛాయ, ప ద్మాండు రూపాయఖరీదు, శాఖారకం, ఏమం టారు ?........

నేను:—బాబూ డబ్బుసర్దుబాటులో లేదు ! నాచేతిలో డబ్బుంటే మిమ్మల్ని కబురంపించ పు చ్చుకుంటాను. అంతేకాక, పీక్కుతినకు నాయినా మాయింటావిడ చూచిందంటే చాలు యిదిగో నేవరకూ యింట్లో అన్నోదకాలు దొరకడందుర్ల భం కాబట్టి నాయందు దయవుంచి వెళ్లు బాబూ.

ప॥ బ్రా:—ఏమండీ !...............

నేను:—యేమండీలేదు. గీమండీలేదు ఇంతటి తో మీరు నన్ను వదలిపెడితే కృతార్థుణ్ణవుతా ను. మాగుమ్మంవది లింకోయింటికి వెడితేమెవ రేనా కొన్నినాకొంటారు. మీరిక్కడెంతసేపు కూర్చున్నా నిష్ప్రయోజనం, నామనవి చిత్త గించండి "చవిట్నేల్లో విత్తనాలుజల్లితే యెం తో" మాగుమ్మంలో కూర్చుంటేనూ అంతే. అదిగాక బూడుగువృత్తాన్ని యాచిస్తే యెంతో నన్నుయాచించినా అంతేవెళ్లు నాయనా అనిచె ప్పిక్లబుదారితీశా. బ్రాహ్మడు మాత్రం అరుగు వదిలిపెట్టలేదు.

సాయంత్రం యింటికి భోజనానికి వచ్చాట ప్పటికల్లా మాఆవిడ ఆబ్రాహ్మడు నాకుచూ పించిన పట్టుపంచకట్టుకుని పదార్థాలువడ్డించింది. అమ్మనీదుంపతెగ పట్టుపంచ యింట్లోవాళ్ళకి అంటకట్టేవటారి అని ముక్కుమీదే వేలువేసు కుని నాలుక అడ్డంకరుచుకున్నాను. ఏంచయ మంటారు "శాంతంభూషణ దురితంమరణం" అని మాట్లాడకవూరుకున్నా......

రాత్రి దొడ్లోవెన్నెట్లోనే (ప్రబుద్ధాంధ్ర) మా ఆవిడ నెరజాణ చదువుతూ కుర్చీల్లో కూర్చుని ఆలోచనాసముద్రంలోపడి ఊయాత్తున్నాం...

మా॥ ఆ:—(నైకివినిపించేట్టుగా) మీకు కా వలసిన స్వదేశీసిల్కు యుడుపులూ సరసమైన ధరలకు దొరకును. కేశవరామ్ అండు కంపెనీ.

నేను:—యీపత్రికలకు పోసేడబ్బు పకీరా ళ్ళకేనా పంచిపెడతాను. అంతేకాని యిక పత్రి కన్నాదాన్ని యింట్లో కనబడకుండాచేసి యిక పత్రిక కొనడం మానేస్తేనేకాని లాభంలేదు. రామ, రామ, (ఎడ్వర్టైజమెంట్సు) బ్రతకనిచ్చే

పట్టలేదు. వీటివల్ల ఎంతమంది మాడిపోతున్నారో? అపరాత్పరుడి కెరుక. డబ్బులేకుండా నానా అవస్థపడుతూవుంటే యిదికూడా యెందుకో? మాప్రాణాలు తియ్యడానికి!.........

మా॥ ఆ:—కెంయిజరు. యి. హిందూవారి ఆధునిక అద్భుతచీరెలు. టి. ఆర్. యస్. స్వామి అని దానిలోకూడా వ్రాదిచూడండి?

నేను:—ప్రతీదానిలోనూ వుంటుంది, మా కొంప నట్టేట్లోముంచడానికి వీళ్ళమ్మకడుపుమాడా యీపట్టుపంచల వర్తకులు బొత్తిగా దాకుణంగా ప్రవర్తిస్తున్నారు. యింటింటికీవచ్చి ఘోరప్రమాణకాలుచేసి యజ్ఞోపవీతాలు పట్టుకుని, కాళ్లుకడుపూ పట్టుకుబ్రతిమాలి, పదిరూపాయిల వస్తువుంటే (గోనికంకాలు మాదిరీగా) రెట్టింపుధరకు అంటకట్టి మళ్ళా వారంరోజులయినా గడవకుండా వచ్చి అరువుబట్టలాళ్ళకంటే అధికంగా పీక్కుతింటారు. కాస్తవున్నా వాళ్ళయితే గుమ్మాల్లోపడి ఏడచేనా మొత్తుకునేనా యిరుగుపొరుగాళ్ళ నెత్తికొట్టితెచ్చి యిచ్చేవరకూ వదిలిపెట్టరు. లేనివాళ్ళయితే యిక చెప్పనే అక్కరలేదు [illegible] అధికంగా నజ్జించి పుస్తెపూసా అమ్మించిన్దాకా వదిలిపెట్టరు. ఈవిధంగా పికిటింగుచేసి ఉబ్బేరుకుపోతున్నారీపట్టుపంచలజనాభా.........

మా॥ ఆ:—ఒక్క పట్టుపంచకొంటేనే యింతమహాప్రళయం జరిగింది. ఏబంగారపు వస్తువే నాకొంటే ఇంకా ఎంతవరకూ ప్రవహిస్తుందో యీదెప్పిపొడుపుమాటల ప్రవాహం! భూముల మీదవచ్చేడబ్బు బీరువాల్లో గుమ్మరిస్తూవుంటే కట్టుకోడానికి గుడ్డాలేక పెట్టుకోవడానికి నగలు లేక దిక్కుమాలిన వాళ్లే పడుండడానికి నీళ్ళఖర్మం ఏంకాలిందో?.........

నేను:-మాఖర్మం ఏంకాలిందో? కాని యీ పెళ్ళాలపోరుపడుతూ యీసంసారం యీత్తూ వుండమని నొష్టమీద వ్రాసేడనుకుంటాను బ్రహ్మ.........

మా. ఆ:—యీపోరుగురుంచి ఆమహానుభావుడికో (అప్లికేషు) నే నాధరకాస్తు చేసుకోండి.........

నేను:—యీఅప్లికేషన్ నీచేతికే యిస్తాను బ్రహ్మగారి దగ్గర దరఖాస్తుచేసి పుణ్యంకట్టుకో. నీవిమ్మన్నా లంచం యిచ్చుకుంటాను. దగ్గిరవుండి అవైకుంఠం (పార్లమెంటు) లోనేనా కైలాసం (కౌన్సలు) సభలోనేనా బ్రహ్మలోకం (హైకోర్టు)లోనేనా దేవతల్ని ప్లీడర్లుగాపెట్టి వాదించేవంటే పనిజరుగుతుంది. ప్లీడర్లఫీజు నీకవ్వాలోయే దాఖర్చులు నీలంచంతోటిసుద్ధా నేనేయిచ్చుకుంటాను. నావల్లకాదంటే, యీపోరుపెట్టే పెళ్ళాల్ని ఒకకంటితో చూడమని యీభారమంతా ఆయమధర్మరాజుగారి బుర్రమీదపడేసూరుకుంటా.........

మా॥ ఆ:—ఇంక యీవిధంగా వంకపెట్టినా చావుకోరుతున్నారన్నమాట?

నేను:—నీవేదో అంటే మాటమీదమాటొచ్చి అలాగన్నా. అంతేకాని నిన్ననడానికి నాకుమాత్రం సరదా ఏమిటీ?.........

మా॥ ఆ:—ఏమండోయ్! మీలాంటి కష్టంతోచే ముక్కలంటే పడేవారెవరూ లేరు. తరవాత మీయిష్టం. యిదేమిటమ్మా యీవేళ యిలా మొదలెట్టేరు? ఏముండయినా నాకాపరం కడతేర్చాలని కంకణం కట్టుకోలేదుగదా?......

346

నేను:—ఓహోహో! గుడిసిలో పోరు యిం

దానికంటె ఒకు (డిగ్రీ) అధికమయినట్లు కనిపిస్తోంది. లేకపోతే దీనికిలాంటి భిన్నాభిప్రాయాలెందుకు ప్రారంభంఅయ్యేయ్? దీనికిలాంటి పాడుబుద్ధులెందుకు పుట్టాలి? ఏమొగగాలేనా సోకలేదుగదా కొంపదీసి అయ్యాకానీ అస్తమానూ పెళ్ళాల్ని కనిపెట్టుక్కూర్చుంటా వేవిటీ. వాళ్ళకి తెలుసుండాలికాని (నాలో నేను వినిపించి వినిపించనట్టు)

మా॥ ఆ:—యిక యింతేవరకూ వచ్చేకా యెందుకూమరి. యివిగో మీపెట్టితాళాలు జాగ్రత్తచేసుకోండి. మీకూ నాకూ యీ వేళతో సరి. నేమాపుట్టింటికి పోతాను. పట్టుపంచలాడోస్తే పదిరూపాయిలు యిచ్చెయ్యండి. కంసాలి గాజులుకతి చేసితేగానీ పోస్టుచ్యారా పంపండి. మరచిపోకండేం?... ......

నేను:—అబ్బెబ్బే! నీవుచెప్పిన తర్వాత మరిచిపోవడంకూడానా? దానికేంగాని నీమెళ్ళోవున్నా ౨ వాలిచి అక్కడ పెట్టినతర్వాత నువ్వు (యమ్. యస్. యమ్. ఆర్ వై) లైను రైలెక్కినా సరేలే విమానమెక్కినా సరే నాకుసమ్మతమే. నీపేరుపెట్టి బ్యాంకులో వేసిన సొమ్ము పరమేశ్వరార్పణమని మాట్లాడక వూరుకుంటాను. అంతేగాని సుఖానున్నా ప్రాణం దుఃఖానికితెచ్చిపెట్టుకుని విచారించకు మహాసంతోషంగా పండక్కి పుట్టింటికెళ్ళినట్టు వెళ్లు......

మా॥ ఆ:—మీభార్య నయినందుకు నాకు యీమాత్రి మధికారమైనా యీ కొంపలో లేదూ ?......

నేను:—నీకు యేమాత్రాపధికారంలేదు...

మా॥ ఆ:—లేదూ?......

నేను:—ముమ్మాటికీలేదు. త్రికరణశుద్ధిగా నీకేమాత్రాపధికారంలేదు ? ఇప్పుడా విచారించనినికి అధికారం యిమ్మ టాన్. ఆనక దునీధిగుమ్మలోకూర్చొని "నామొగుడు నన్ను వదిలిపెట్టాడు" ఏడవడానికి అధికారం ఇమ్మంటావ్. ఇవన్నీకట్టిపెట్టి సైలెన్సుగా కాళ్ళకిబుద్ధిచెప్పు. వెళ్లు రైయినికి టయిమయిందికూడాను......

మా॥ ఆ॥ (కూనిరాగం అలాపనజేసి) రైలు స్టేషనుకు......బండి......మాట్లాడండి... వెళ్లిపోతాను...మా...అమ్మగారి...ఇంటికి

నేను॥ బండీలేదు గిండీలేదు వెడితేవెళ్ళూ లేకపోతే జీవ కళేబరం మంచంమీద వాల్చు. పొద్దున్నే లేచి వెళుదుగాని. అంతేకాని యేడవడం మాత్రం ఏడవకు. ఏం ? ఇంటోవాళ్ళలో నీకెవళ్లు లోటూచ్చేరని అలావిచారిస్తూన్నావ్. పిడుగుల్లా యిద్దరం సుఖంగానే యున్నావే ఎందుకా విచారం ? మొన్న లవకుశలాకీ చూచినప్పటినుంచి నీకిటువంటి పాడుబుద్ధి పుట్టిందేవిటి ? ఆరంజనిలా (సారో) వొప్పిద్దామనే వుద్దేశ్యంతో ఇంతవరకూ గొడవ పెంచేవా ? నాకిటువంటి వుద్దేశవుందని యీనంగాత్రిమం జరగబోయే ముందు చెపితే వప్పుకోక పోదునా ? "గతంన్నాస్థి" ఆగొడవిప్పుడెందుకులే ?

మా॥ ఆ:—పొద్దున్నే లేవగానే పిల్లి మొఖదర్శన మయింది. ఈపూటేదో నాఖర్మం బద్దలయిందను కుంటూనే వున్నాను. అలాగే దాని ఫలితం యిప్పుడు కనుపించింది. దీనికేంగాని నేవెడుతున్నా తలిపినుకోండి

నేను॥ నాకూ అటువంటి పనేజరిగింది యీవేళ కావరాజుగారివెధవప్పగారు(Round head) మునుకుతో సహింతంగా ప్రత్యక్షమయింది. దాని ఫలితం మాత్రం వూరెకే పోతుందా ?

మా॥ ఆః—పొద్దున్నే ఆపాడు మొహం మీ రెందుకు చూడాలి ?

నేను॥ ఆపాడుపిల్లి మొఖం నీ వెందుకు చూడాలి ? దీనికేం నీ జర్నీకి నే అబ్జక్షన్ పెట్టనవాణ్ణవుతాను వెళ్ళు.

(తలుపుతీసుకొని వీధిలోకి వెడుతుంది)

త్రిపుటతాళం వేస్తూ మోహనరాగం పాడుతూ " శాంతములేకనూ సౌఖ్యములేదూ " అంటూ త్యాగరాజ కీర్తన పాడుకుంటూ వీధిగుమ్మం మెట్లెక్కుతూ మాఆవిడకు ఎదురౌతాడు సర్వావధాని. వాణ్ణిచూచి లోపలికివస్తుంది మా ఆవిడ. సర్వన్న లోపలికివచ్చి నాకుర్చీపక్క కుర్చీలో కూచుంటాడు).

నేను॥ ఒకేసర్వన్న బావా ! మీఅక్కని పండ్రెండు గంటల బండెక్కించి పుణ్యం కట్టుకుందూ ? పుట్టింటికెడుతుందిట.

స॥ అ॥ మళ్ళీయెప్పుడు తీసుకువస్తావురా?

నేను॥ ఏదో సామ్యంచెప్పినట్లుగా వుంది. అదినాతో దెబ్బలాడి పుట్టింటికి చక్కాపోతోంది. దీనికి నాకూ యీవేళతో సరంది. ఇదిదెబ్బలాడి కసక యింట్లోంచి వీధులో కాలెట్టిందంటే దీనికీ నాకూ యింతటితో సరి. మళ్ళాగుమ్మం తొక్కనియ్యను నీవుండగా చెపుతున్నాను. నీమెరికి దేదాన సంబంధం వుంటే చూడు యీనామ్ తీసికెళ్లి మంగళసూత్రం కట్టించి అయిందనుపిద్దుగాని అంతేగాని దీనిపోరుపళ్లెను.

స॥ అ॥ అమ్మబాబో ! వ్యవహారం అంతవరకూ వచ్చిందా. కొంపలంటుకున్నా యన్నమాటే. భూకంపం వచ్చినంత పనిజరిగిందన్నామాట అమ్మనాయినో మీదంపతులు కలహించిన ట్లైతే యింకేవనావుందా ? ప్రపంచకమంతా జలమయమయి పోదూ. యిటున్నా సూర్యుడటుప్రకాసించడూ. ఇప్పుడు మీరిలా విడిపోతే వుండే నష్టం కాస్తయినా ఆలోచించారా ?

నేను॥ కాస్తంతలేదు గంపంతాలేదు. ఇంక నాకు జాలిపుట్టడం కష్టం. " కుక్కని తీసికెళ్ళి అందలమెక్కించిన" కూర్చోపెడితే కూర్చుంటుందా? పొమ్మను దాని యిష్టంవచ్చినట్లు ఎక్కడికిపోతుందో ? అంతేగాని నన్నేమీ ఈవిషయంలో కష్టపెట్టకు. ఇదింట్లోంచిపోతే వుండే లాభనష్టాలుచక్రివేసి చూడు.....................

స॥ అ॥ చిత్తం ? మీరలా సెలవిస్తే వ్యవహారం కాస్తంత తెరిపిస్తుంది. దేనికైనా కాస్త వెనకముందు లాలోచిస్తూ వుండాలి. (అనిచక్రం వేసి నాచేతికిస్తాడు).................

నేను॥ మీరేచదువండి. యీజడ్జిమెంటు నా చేతిలో పెడితే లాభమేముంది. ఉభయులకు వినిపించేట్టు మీనోటమ్మటే పలకండి.

స॥ అ॥ ఎంతచక్కని విచారమమ్మానీది ? విచారించకుతల్లీ విచారించకు. నేపఠింపబోయే జాతకం అతిజాగరూకతతో ఆలకించు. (అంటూ చదవడానికి ప్రారంభిస్తాడు) ఓ పుణ్యదంపతులారా ? మీనక్షత్రములను మీదాంపత్యమును పట్టి చూడగా మీకు యిరువురు సుపుత్రులు జన్మించేట్టుగా వుంది.

నేను॥ మేవిద్దరం విడాకు లిచ్చుకుంటూ వుంటే మాకీసంతానప్రాప్తెలా లభిస్తుందయ్యా బాబూ అయిన్నాకానీ యీసుపుత్రు లెందుకయ్యా నాకొంప పీకడానికా యేమిటి? ......

స॥ అ॥ " సుతులేనివారికి గతులేవను " శాస్త్రం చెపుతోందిగా బట్టి సుతులేనట్లయితే మీకిద్దరికి పున్నామ నరకప్రాప్తి తప్పదు ?...

నేను॥ మాకీసంతానప్రాప్తి అక్కర్లేదు ... పెళ్ళో మువ్మాటికి అక్కర్లేదు. అంతగా నాకీ

నరకభయమే వుంటే కంచుకాగడా పెట్టి పద్నాలుగు భువనాలు వెతికించి ఏ వెధవ ముండకు పుట్టిన పిల్లాణ్ణైన పెంచుకుంటానుగాని దీనికిపుట్టేపిల్లలు నాకఖ్ఖర్లేదు తెలిసిందా సర్వన్నా?...

స॥ అ॥ మీకిద్దరికీ సంతానరేఖలు వచ్చడి బండల్లా హస్తాల్లో వుంటే వద్దంటే మాత్రం పోతుందా అదీగాక మీజన్మకాల నక్షత్రాల్ని పట్టి జూస్తే యీసంతతి కలగకుండా భార్య భర్తనివిడిచి వెళ్ళింకంటే, యింట్లో ఒకమొర్రెటి యోగాలైనా లేకుండా ఆస్తంతా పరాధీన మవడం వాస్తవం. అలా విడిపోకుండా యిద్దరూ సమిష్టిగా కలసి వుంటె మీకు పుట్టినపిల్లలకి యిస్టేటు కలిసే యోగ్యతుంది. ఇవన్నీకాక ఓదంపతులారా? యీజ్యోతిష్యం మీరు విన్న వెంటనే కలవకపోతే యీజాతకం చెప్పినవాడిబుర్ర వెయ్యి వ్రక్కలవుతుందని వ్రాసివుంది సుమండీ అని (తుదివాక్యాలు చెప్పి ముగిస్తాడు)...............

నేను॥ శాస్త్రాన్ని కొట్టెయ్యడానికి వీల్లేదు దీనితో కాపరం చెయ్యనని పట్టినప్రతిజ్ఞకు భంగం రాకూడదు? ఎలా ఏకుస్తుంది? ఇప్పుడు దేన్ని అమల్లో పెట్టడం...........

మా॥ అ॥ మీప్రతిజ్ఞకన్నా యెక్కువేవుంది. మీప్రతిజ్ఞే నెరవేర్చుకోండి?

స॥ అ॥ అయ్యయ్యో! మీరిద్దరూ నాకొంపతియ్యడానికి ఆలోచిస్తున్నారన్నమాట? నా బుర్ర బ్రద్దలవడానికి మీసమ్మతమే అనుకుంటాను? నాభార్యాని అనాథనిగాజేసి వదిలేస్తారా? నాపిల్లలగతి అధోగతి పాలవుతుం దనుకుంటాను? రామ, రామ, మాట్లాడుతూ మాట్లాడుతూనే అకాలమృత్యువుకి పేరిణమర్పింప వలసివచ్చిందే? ఓదంపతులారా! అదుగో యమకింకరులు పెద్దపులుల్లా నాగపాశాలోసుద్దా నా యెదట నిలబడ్డారు! నాబుర్ర తిరగుతోంది. నాకు మీరెక్కడున్నారో కూడా తెలియుటలేదు యమలోకం అదిగో, యముడకుగో పీఠంమీద కూర్చున్నాడు! నాకు మీయిద్దరూ సెలవిస్తారా పరలోకం లోకి పోతాను?

మేమిద్దరమూ॥—ఆ...ఆ... ఆగు, ఆగు, నీవేం చెయ్యమంటావో చెప్పు అచ్చేస్తాం. ఇదెక్కడ విరుద్ధజ్యోతిష్యంరా దేవుడా?......

స॥ అ॥ మీరిద్దరూ ఒసారి నేచూస్తూవుండగా ఒకరిచేతులు ఒకరికంఠాని మెలివేసుకుంచోండి సీతారాముల్లా.........

(ఇద్దరూ అలాచేస్తారు)

సర్వావధాని:—మీరిద్దరూ పంచభూతాల సాక్షిగాని వృత్తిమార్గం విడిచి ప్రవృత్తిమార్గనికి దారితొక్కినట్టా?............

ఇద్దరమూ:—ఇద్దరం రాజీకి వచ్చాం మీరు బ్రతికారా?

సర్వావధాని:— మీరిద్దరు నాచేతులోచెయ్యలు వేసి మీప్రమాణకాలు యీరిజష్టారువారివద్ద రిజస్టరీ చేయించుకోండి బ్రతికై నన్నమాటే

(ఇద్దరూ అలాగే ప్రమాణకాలు చేసి సర్వన్న చేతులో చెయ్యిపెట్టేస్తారు సర్వన్న చంకలు కొడుతూ యింటికి వెళ్లుపోతాడు.

—యేడిద బాపిరాజు.

---

# స్త్రీ ప్రేమ

He that doth the ravens feed, Providently Caters for the sparrow...'

As you like it.

మెకెంజీ అండుకో బొంబాయివారెన్ బీరోడ్డులో వొక పార్కీలుక్కు పారు. ఒకనాడు సాయంత్రం ఆపార్కులో సుమారు పాతికేళ్ల వయస్సుగల ఒక యువకుడు, యిరవైయేళ్ల వయస్సుగల ఒకయువతి చెరోకుర్చీమైకూర్చుని ఇట్లా మాటాడుకొంటున్నారు—

«మీ పేరు!»